ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.05.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ గీతం, రాష్ట్ర అధికార చిహ్నం మార్పు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సాయంత్రం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అవుతారు.

2. రాష్ట్ర అధికార చిహ్నం నుంచి కాకతీయ కళా తోరణం , చార్మినార్ ప్రతీకలను తొలగించటం పట్ల బీఆర్ ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది.

3. జాతీయ హెల్త్ మిషన్ ఉద్యోగులకు చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని BRS సీనియర్ నాయకుడు T హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

4.రాష్ట్రంలో 563 గ్రూప్-1 సర్వీసుల పోస్టులకు జున్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు.

**REVANTH REDDY ALL PARTY MEETING**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సచివాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం అవుతున్నారు. ఈ సమావేశానికి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు , సీపీఐ, సీపీఎం, టీజేఎస్ సహా వివిధ పార్టీల నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార చిహ్నం మార్పు.... జయ జయహే తెలంగాణ గీతంలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయన్ని ముఖ్యమంత్రి ఆయా పార్టీల నేతలకు వివరించనున్నారు.

DESK

**KTR CHARMINAR**

ప్రభుత్వ అధికారిక చిహ్నంలో ప్రభుత్వం చేపట్టిన మార్పుల నేపధ్యంలో అధికార కాంగ్రెస్ , BRS మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు చోటు చేసుకుంటున్న నేపధ్యంలో BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు K తారక రామారావు ఈ రోజు చార్మినార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , పదేళ్ళ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఎంతో వైభవంగా జరగాలనీ ,

అయితే గత పదేళ్ళలో జరిగిన అభివృద్ధిని కనిపించకుండా చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని విస్మరించేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కాకతీయ కళా తోరణం , చార్మినార్ ప్రతీకలను అధికార చిహ్నం నుంచి తొలగిస్తున్నట్లు ఆరోపిస్తూ , శతాబ్దాలుగా హైదరాబాద్‌కు చార్మినార్ ప్రతీకగా అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిందన్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన చార్మినారే గుర్తుకు వస్తుందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఏ దో కారణాలతో చారిత్రక చార్మినార్‌ను రాష్ట్ర లోగో నుంచి తొలగించాలని చూస్తోందనీ ఆయన ఆరోపించారు. కాగా, కాకతీయ కళాతోరణం విషయంలో BRS శ్రేణులు నిన్న ఖిల్లా వరంగల్లో నిరసన వ్యక్తం చేశారు.

---MSL

**TIGER RESERVE FOREST**

నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ను ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆమె నిన్న హైదరాబాదు సచివాలయం నుంచి అటవీ , పంచాయతీరాజ్, టీజీపీసీబీ, ఎండోమెంట్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జులై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ను ప్లాస్టిక్ రహితంగా మార్చాలే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం అమలు చేయాలన్నారు. అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని , రిజర్వ్ పరిధిలోని 4 ప్రాంతాల్లోని ప్రజల తరలింపు వేగవంతం చేసేలా తగిన చర్యలు చేపట్టాలని శాంతి కుమారి ఆదేశించారు.

PTC NGKNL

**BJP NVSS PRABHAKAR**

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో, విచారణ జరపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన ఢిల్లీలో

విలేకరులతో మాట్లాడుతూ..... ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీబీఐ విచారణ కోరకపోతే తాము హోం మంత్రి అమిత్ షాను కలిసి విచారణ చేయమని కోరతామని చెప్పారు. తమ ప్రభుత్వాన్ని కాపాడుకో వటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .... బీఆర్ ఎస్ అధ్యక్షుడు చంద్ర శేఖర రావుతో లోపాయిక ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాలపై కూడా ముఖ్యమంత్రి నోరు మెదపటంలేదని ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే అనేక కుంభకోణాలు వెలుగు చూస్తున్నాయని....రాష్ట్రంలోని పౌర సరఫరాల శాఖ ఎందుకు నష్టాలలో ఉందో కూడా విచారణ జరపాలని ఆయన కోరారు.

NE SDP

**RJ SRCL URBAN BANK ELECTIONS**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు నిన్న సాయంత్రం తో ముగిసింది. అర్బన్ బ్యాంకులో 6 వేల 177 మందికి ఓటు హక్కు ఉండగా వారి సంఖ్య ఆధారంగా 12 డివిజన్లుగా విభజించారు. మొత్తం 12 డివిజన్లలో 124 మంది నామినేషన్లు వేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ , ఎన్నికల అధికారి టి రామకృష్ణ వెల్లడించారు.. ఈరోజు నామినేషన్ల పరిశీలన జరిపి , తుది జాబితా వెల్లడించనున్నారు.

PTC RJSRCL

**INTERMEDIATE EXAM SET NO**

ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలలో భాగంగా ఈ మధ్యాహ్నం జరగనున్న రెండో సంవత్సరం ఫిజిక్స్ పేపర్ - II, ఎకనామిక్స్ పేపర్- II పరీక్షల కోసం సెట్ నంబరు - B ప్రశ్నాపత్రాన్ని అధికారులు ఎంపిక చేశారు.

------MSL

**NEW TRAFFIC RULES**

రోడ్డు ప్రమాదాల నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి తీసుకు వస్తోంది. అతివేగంగా వాహనం నడుపుతూ పట్టుబడితే వెయ్యి

రూపాయల  నుంచి 2 వేల వరకు  జరిమానా విధిస్తారు. డ్రైవింగ్  లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే .500 రూపాయలు జరిమానా వేస్తారు.  మైనర్ వ్యక్తులు  వాహనం నడిపితే 25  వేల రూపాయలు  ఫైన్ విధించటంతో పాటు మైనర్‌కు     25  ఏళ్ల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా కొత్తి నిబంధనల్లో ఆంక్షలు విధిస్తారు.

DESK

**HARISH RAO ON NMH SALARIES**

జాతీయ హెల్త్ మిషన్ ఉద్యోగులకు  చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని BRS సీనియర్ నాయకుడు T హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని  డిమాండు చేశారు. NHM పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం  3 నెలలుగా జీతాలు చెల్లించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం  X వేదికగా ఈ విషయం ప్రస్తావిస్తూ ,  అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు   ,  ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు  ,  బస్తీ దవాఖానాలు,  తెలంగాణ డయాగ్నోస్టిక్స్ లాంటి   78 విభాగాలలో పనిచేస్తున్న   17 వేల  5 వందల  మంది పైగా ఉద్యోగులు జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని   హరీష్ రావు అన్నారు. వీరిలో వైద్యులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, నర్సులు, అకౌంటెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు కూడా ఉన్నారన్నారు.

----MSL

**KONDAGATTU JATARA**

జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవారు ఈరోజు ఉదయం ఘనంగా ప్రారంభం అయ్యాయి.   నేటి నుంచి  జూన్  1 వరకు  3 రోజుల పాటు  పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు జరుగుతాయి.    హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్రుల వారి     తరపున   ప్రధాన అర్చకులు అంజన్నకు పట్టు వస్త్రాలను సమర్పించారు.    వేడుకల సందర్భంగా మూడు రోజుల పాటు యాగశాలలో లోక కల్యాణం కోసం హోమం నిర్వహించనున్నారు.  ఉత్సవాల నేపథ్యంలో దీక్ష

విరమణ కోసం హనుమాన్ మాలధారులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

DESK

**GROUP 1 PRILIMINARY EXAM**

రాష్ట్రంలో 563 గ్రూప్- 1 సర్వీసుల పోస్టులకు జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష జరుగుతుందని ఆయన చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతిస్తామని .... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందు అంటే.. ఉదయం 10 గంటల తరువాత గేట్లు మూసివేస్తామని ఆయన అన్నారు.. జూన్ 1 మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రిలిమినరీ పరీక్ష హాల్‌టికెట్లు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల జవాబు పత్రాలు మూల్యాంకనం చేయబోమని నికోలస్ స్పష్టంచేశారు. అభ్యర్థుల సౌకర్యార్థం ప్రతి అరగంటకోసారి బెల్‌మోగించి పరీక్ష సమయాన్ని తెలియజేస్తామని , అవసరమైతే అభ్యర్థులు ఇన్విజిలేటర్‌ను అడిగి సమయం తెలుసుకోవచ్చని ఆయన వివరించారు.

DESK

**BADI BATA**

పాఠశాలల్లో పిల్లల నమోదు కోసం వచ్చే నెల 3వ తేదీ నుంచి 119వ తేదీ వరకు బడి బాట కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. రేపు మండలస్థాయిలో, ఎల్లుండి గ్రామ.....పాఠశాల స్థాయిలో సన్నద్ధత సమావేశాలు నిర్వహించుకోవాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. పాఠశాలల్లో ముఖ్యమైన పనులను జూన్ 10వ తేదీ నాటికి పూర్తిచేయాలని..... పుస్తకాలు, యూనిఫాం లను సిద్ధంగా ఉంచాలని విద్యాశాఖ పేర్కొంది. 11వ తేదీ నాటికి తరగతి గదులను శుభ్రం చేసి.. నీటి సరఫరాను పరిశీలించుకుని ..... 12వ

తేదీన పాఠశాలల పునఃప్రారంభం చేసిన రోజు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తిచేయాలని ప్రధానోపాధ్యాయులను విద్యాశాఖ ఆదేశించింది.

DESK

**WEATHER**

రాష్ట్రంలో రేపటి నుంచి ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా 29 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మరో వైపు నైరుతి రుతుపవనాలు ఈరోజు కేరళ తీరానికి వస్తాయని అధికారులు తెలిపారు. కేరళలోకి ప్రవేశించిన నాలుగు రోజుల తర్వాత రుతు పవనాలు మన రాష్ట్రంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

DESK

**SRD JONNA KONUGOLU KENDRAM**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం అద్వర్యంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి ఈరోజు పరిశీలించారు. మార్క్ ఫైడ్ సూచనల ప్రకారం జొన్నల కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. 355 మంది రైతుల నుండి ఇప్పటి వరకు 660 మెట్రిక్ టన్నుల జొన్నలు ఝూరా సంఘం కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

PTC SRD

**JNG NAKILI SEEDS**

విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ హెచ్చరించారు. ఈరోజు ఆయన జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసారు. విత్తనాలను రిటైల్ గా విక్రయిస్తే సహించేది లేదని .....విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రసీదులను తీసుకోవాలని ఆయన అన్నారు.

PTC JNG

**WNP NAKILI SEEDS**

రైతులు నాసిరకం విత్తనాలను కొని మోసపోవొద్దని , గుర్తింపు పొందిన కంపెనీల ఉన్న విత్తనాలను కొనాలనీ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు సూచించారు. నాసిరకం విత్తనాలను అరికట్టడానికి డీలర్ షాప్ లను తనిఖీ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామాని ఆయన తెలిపారు.

PTC WNP

**WGL SEEDS**

వరంగల్ జిల్లాలో విత్తనాలు.... ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉష దయాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన వరి, పత్తి విత్తనాలు ఎరువులు పూర్తి స్ధాయిలో జూన్ 1వ తేదీ కల్లా అందుబాటులో ఉంచుతామని చెప్పారు.

PTC WGL